# విధి

[అంకితం: హైమకు]

[" సంఘం వితంతు వివాహాలను ఆమోదించి, వితంతువులను ఆదరించనంతవరకు యిటువంటి విషాదఘట్టాలు తప్పవు. ఈవిధంగా ఎన్ని అమాయకబాలికల ప్రాణాలను బలి తీసుకొంటూన్నదో సంఘం, పాఠకులు విచారించాలి"] " శ్రీకంఠం "

విధాత చాలా విచిత్రస్వభావం కలవాడు. ప్రపంచ సృష్టిలో మనదృష్టిలో అవకతవకలుగా కనబడే చాలా విచిత్రమైన విషయాలను సమకూర్చాడు, ఒక వస్తువును కొన్ని జీవులకు సౌఖ్యదాయకంగానూ, కొన్ని జీవులకు కష్టదాయకంగాను ఏర్పరచాడు. అదేకాదు, కొందరకు ప్రాణోపద్రవకరమైన విషయాలను, మరికొందరకు మహదానందము నిచ్చేటట్లు చేశాడు. ప్రపంచంలో విలువయైన వస్తువు అని చెప్పబోనే బంగారాన్ని, వెధవపిప్పిగడ్డల్లో అమర్చాడు. చాలా ధనవంతుడికి, ఆ ధనాన్ని అనుభవించేందుకు దిక్కులేకుండా చేస్తాడు, గర్భదరిద్రుడికి గంపెడుమంది పిల్లలను యిస్తాడు. ఒక గర్భదరిద్రుడ్ని ప్రపంచానికంతటికి అధిపతిగా చేస్తాడు. ఒక మహారాజును అచిరకాలంలో నిలవడానికి నీడ లేనివాడ్నిగా చేస్తాడు. ఒకటేమిటి. అన్నీ అలాగే విచిత్రంగా ఏర్పరిచాడు.

అతడు చాలా పట్టుదలకలవాడు. మానవులు ఎంతతీవ్రంగా ప్రయత్నించినా తన ఆజ్ఞప్రకారం అనుభవించేట్టు చేస్తాడు. వాడు ఎంతతీవ్రంగా ప్రయత్నించినా వాడిప్రయాస నిష్ఫలంగాచేస్తాడు. వారియందు కనికరంఅనేది లేకుండా ప్రవర్తిస్తాడు విధాత.

రామారావుగారి కుమార్తె సుశీల నిజంగా చాలా పట్టుదలగల యువతి. అతిధైర్యము కలది. తనజీవితాన్ని సౌఖ్యదాయకంగా చేసికోటానికి అన్ని విధాలా ప్రయత్నించింది. తలిదండ్రులను, సంఘాన్ని, ధనాన్ని, చిట్టచివరకు తన ప్రాణాలను కూడా బలియిచ్చింది తన వాంఛిత సౌఖ్యంకోసం. కాని యీ మెకంటే విధి యింకా పట్టుదలగలవాడు. ఆమె ఏంచేయగలదు పాపం.

రామారావుగారు సుశీలకు పన్నెండోఏట నే వివాహంచేశాడు. అల్లారుముద్దుగా పెంచుతూన్న సుశీలకు, ఆగర్భశ్రీమంతుడు, అతిసుందరుడు అయిన ఒక యువకునితో వివాహం జరిపించాడు. తన పుత్రిక సుఖపడుతుందని తలచాడు. కాని మనవూహలు ఫలవంతాలవుతాయా ? పెండ్లిఅయిన సంవత్సరంలోపలనే సుశీలభర్త అకాలమృత్యువాత బడ్డాడు. రామారావుగారు తీరనిదుఃఖానికి గురి అయ్యారు. సుశీల-పదమూడు సంవత్సరాల ప్రపంచజ్ఞానమెరుగని బాలిక— కాని యికముందు అనుభవించవలసినది భయంకర వైధవ్యము. అతిసుకుమారి. పుట్టినిల్లు, మెట్టినిల్లు కూడా అతిధనసంపదలతో తులతూగుతూన్నయి. కాని ఏ విషయాసక్తివల్ల మహామహులు రాజ్యాలను భోగాలనూ త్రోసిపుచ్చారో, ఏవిషయానికి దేవాదిదేవతలుకూడా ఒకప్పుడు లోబడ్డారో ఏసుఖంలేనప్పుడు వారి జీవితాలు నిష్ప్రయోజనకరములని తలుస్తారో, ఆ సుఖం సుశీలకు తరుగు. ఎజ్వాళ్లు నిండుయవ్వనంలోవున్న స్త్రీ: విషయాసక్తివదిలి జీవించగలదు ? అంతమాత్రాన తాను వ్యభిచరించదలచలేదు. తనవంటి వితంతువుల కష్టములు గమనించిన ఉదారహృదయుడైన యువకునికి తన హృదయాన్ని అర్పించి తను ప్రేమించి తాను ప్రేమింపబడి సుఖించాలని నిశ్చయించుకొన్నది. తన పదునేనవ సంవత్సరంలో అతిధైర్యంగా తన మనోభీష్టాన్ని తన తలిదండ్రులకు తెలియచేసింది. కాని సుశీల తలిదండ్రులు సమ్మతించలేకపోయారు. తమ కుమార్తెమీద ప్రేమ వున్నది. కాని సంఘము తమపుత్రికి వివాహానికి సమ్మతించదు. ఇంతపసితనంలోవున్న బాలికలు,

తమ విషయాసక్తిని ఎలా అణచివేయగలరో సంఘం యోచించదు. ఎనిమిదవపడిలో పడ్డతరువాత యినా "పెళ్లాడతావా తాతా అంటే, యిప్పుడెవ్వరూ పిల్లనివ్వరుగా" అనే తాతయ్యలతో నిండి వున్న యీ ప్రపంచంలో యిది అసంభవం. పైకి దొంగవేషాలు వేస్తూ గుప్తకార్యాలు చేసేకంటే నిష్కల్మషహృదయులై సత్ప్రవర్తనులైన యువకులను పెండ్లాడి తమ శౌశీల్యాన్ని సౌఖ్యాన్ని వృద్ధి పొందించుకోవటం చాలా వుత్తమమైన పని. సుశీల యీ విధానాన్నే అనుసరించింది. అత్యంత సుందరుడు, ధైర్యశాలి అయిన ప్రభాకరాన్ని వివాహం చేసికొన్నది. వితంతువివాహ సహాయసంఘం సహాయంచేసింది. కాకినాడలో ప్రభాకరం ఒక కంపెనీలో గుమాస్తా. అక్కడే కాపురంపెట్టి సుఖంగా గడుపుతూన్నారు.

ఒక్క సంవత్సరం రోజులు ఒకదినంలాగా గడచినయి వారి ఆనందమయ జీవితాలకు. కాని విధాత కఠినహృదయుడు. తన పట్టుదలను వదలడు. సుశీల ధైర్యంగా తన సుఖంకోసరం, బంధువులను, ధనాన్ని, అన్నిటిని వదలివేసింది. తనూ, ప్రభాకరం ఒకరికొకరు దిక్కనుకొన్నది. తన శౌశీల్యాన్ని తన సుఖాన్ని తాను రక్షించుకోకల్గింది. తన జీవితం ఆనందంతో కూడుకొన్నది. అని అనుకుంటూండేది. కాని విధాత, ఆమెకు వ్యతిరేకం, ప్రభాకరం కొరకే వచ్చిందా అన్నట్లు కలరా వచ్చింది. మొదటి మూడురోజుల్లోనే ప్రభాకరాన్ని తనపొట్టన పెట్టుకొన్నది. ఇక సుశీలకు దిక్కెవరు?— తాను సుఖం వాంఛించింది. దాన్నిపొందటానికి ప్రయత్నించింది—ధైర్యం పూనింది-చవిచూచింది—యింకనూ అనుభవింపకోరింది-కాని విధాత యిష్టంలేదు-కాని యిప్పుడు తన సుఖంకోసం మళ్ళీ వివాహమాడుతుందో?-తప్పు-తాను కేవలం వ్యభిచారిణి కాదు- అయితే ప్రభాకరాన్ని ఎందుకు పెళ్లాడింది? తానిదివరలో నిష్కళంక. అందువలన అతన్ని ప్రేమించి ప్రేమింపబడి సుఖించింది-యిప్పుడు జీవితం ఎలా గడుపుతుంది—దిక్కెవరు — ఎవ్వరూ లేరు— తాను నిష్కళంకంగా జీవించటానికి ప్రపంచంలో తావుందా—లేదు—సంఘం వెక్కిరిస్తుంది —కనుక కర్తవ్యం?—




# చేతిపనుల
# వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి పోస్టు ఖర్చులు 5 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు క్రొత్తపద్ధతులు డ్రాయింగులతో గలవు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీ వారికిని ముఖ్యముగా చేతిలోవుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలి వీధి, 18, బీటు, మద్రాసు.